# 'నేరకపోయి నేర్పిస్తినే' హాస్య కథ

మన సుబ్బారావు మహా మొహమాటస్థుడని మీకు తెల్సుగా. అందుకే... పాపం... ఆఫీసులో అందరూ తననే అదేపనిగా వాడుకుంటారు. ఎవరేం చెప్పినా కాదనకుండా వినేస్తాడు. ఎవరేం అడిగినా లేదనకుండా ఇచ్చేస్తాడు. లోలోపల గొణుక్కుంటాడు. విసుక్కుంటాడు. తిట్టుకుంటాడు కూడా... అనుకోండి.

'ఎవర్ని?' అనా మీ ప్రశ్న? భలే వారండీ... ఆ మాత్రం తెల్సుకోపోతే ఎలా..? ఆఫీసులో ఆంతర్యంలో తనని తాను తిట్టుకుంటాడు. ఇంట్లో ఇల్లాలిముందు వీళ్ళందర్నీ కలేసి తిట్టేస్తాడు. ఉతికేస్తాడు.

అబ్బ... 'దేనితో?' అని అడక్కండి... హోరెత్తించేసే డిటర్జెంట్ సబ్బులూ, పొడులూ ఈ రోజు సవాలక్ష వచ్చాయి కదండీ మార్కెట్లోకి! రోజుకొకటీ లేక అన్నీ కలేసి వాడుకుంటాడు!

అన్నట్టు 'ఇల్లాలిముందు' అనుకున్నాం కదూ... 'ఇంతకీ ఆ ఇల్లాల్ని గురించి చెప్పనే లేదు' అనకండి చెప్పేస్తున్నా...

'సీతామహాలక్ష్మి' లాంటి ఆ ఇల్లాలు... పాపం... మన సుబ్బారావు నవ్వితే నవ్వుతుంది... తిడితే తిడుతుంది. ఏడిస్తే ఏడుస్తుంది. మనసా, వాచా కర్మకూ ప్రతి ధ్వనిస్తుందే కానీ... మరోమాట అనదు.

అంటే సుబ్బారావు బాధపడిపోడూ? దానిక్కూడా... మళ్ళీ తనే ప్రతిధ్వనించాలి కదా! కానీ... ఎప్పుడైనా విశ్వరూపం... అదేనండీ... నిజరూపం చూపించిందో... ఇక... మన సుబ్బారావు పని... హళ్ళికి హళ్ళి.

"సీతా" అదే "సతీ...నీవే తప్ప ఇహః పరం బెరుంగన్


రావే... తల్లీ... కావవే... ప్రేమతోన్ మన్నింపవే భద్రాత్మకా...

ఇచ్చుకొనవే పొందంబిలన్" అంటూ

కాళ్ళబేరానికి ఆటోమేటిక్‌గా వచ్చేస్తాడనుకోండి... ఆ విషయంలో మీకే సందియంబూ ఇసుమంతయూ అక్కర్లేదుస్మండీ! ఇక... పిల్లల సంగతంటారా... అబ్బో... మన నుబ్బారావుకి పిల్లలంటే మహాప్రాణం! ప్రాణమేమిటి ప్రాణాధికం అనుకోండి. ఆ... పిల్లల్ని ప్రేమించకుండా ఎవరుంటార్లెండి' అని మీరు కోర చూపులు చూడనక్కర్లేదు.

పురుష పుంగవులంతా పిల్లల్ని తెగ ప్రేమించేస్తారని మీరంటే ససేమిరా నేనొప్పుకొను గాక ఒప్పుకోను.


సరే. మనకెందుకీ కీచులాటగానీ... మన సుబ్బారావు సంగతి కొద్దాం... ఇతగాడు తన పిల్లల్నే కాదండీ... వీధిలో ఏ పిల్లాడైనా ఎదురయ్యాడనుకోండి... వాడు మురిగ్గా ఉన్నా, "ముక్కు ఎంతందంగా కారుతోందీ!" అని కవిత్వం చెప్పి, వాణ్ణి ముద్దాడి, మంచీ, చెడ్డలు విచారించి, ఒక చాక్లెట్టువాడి నోట్లోకూరిగానీ వదలడు.



ఝాన్సీ కె.వి. కుమారి

‘చాక్లెట్లు ఎప్పుడూ ఉంటాయా?’ అనేగా మీ ప్రశ్న?! ఔను... మన సుబ్బుడికి చాక్లెట్లంటే చాలా ఇష్టం కదా అందుకే ఎప్పుడూ స్టాకుంటుంది. తన పిల్లాడి వేలికో, కాలికో దెబ్బ తగిలితే ఇక ఆ తండ్రీ కాళ్ళూ చేతులూ వణుకుతూ సతమతమైపోతాయి.

వాళ్ళకు ఏ జ్వరమో, జలుబో చేసిందనుకోండి ఇక మన హీరో బాధతో విలవిల్లాడిపోతాడు... మెలికలు తిరిగిపోతాడు!



అయ్యో... మనం చాలా దూరం వచ్చినట్టున్నాం... మళ్ళీ ఒకసారి ఆఫీసువైపు... అదేనండీ... సుబ్బారావు పనిచేసే ఆఫీసువైపు... అసలూ... అక్కణ్ణుండేగా మనం బయల్దేరింది!... వెళ్దాం... పదండీ!

మనం... ఎక్కడ ఆగిపోయాం?...

ఆ... ఆ... అద్దీ... మన సుబ్బారావుని అందరూ ఎడాపెడా వాడుకోవడం గురించి కదూ!

మనవాడిలో ఓగొప్ప విశేషగుణం ఉందండోయ్. ఏమిటీ... మీరు చెప్తారా? భలేవారే... మీరే చెప్పగలిగితే నాకెందుకు కంఠశోష.. సారీ... కలం ఘోష!

మనవాడిలోని విశేషం... అదే... మీరు చెప్పలేనిదీ... నాకు మాత్రమే తెలిసిందీ ఏవిటంటే... ఇతగాడు మీతో మాట్లాడేడనుకోండి. ఈ విశాలచరాచర ప్రపంచంలో మీరు తప్ప ఆప్తులే లేరన్నట్టు మాట్లాడతాడు!

మీరు అర్జంటుగా మీ హృదయాన్నీ, మనస్సునూ ఆత్మనూ, ఇంకా ఏమైనా ఉంటే వాటన్నింటినీ అతని దగ్గర పారేసుకుంటారు.

అందువల్ల ఆ ఆఫీసులో ఆడా మగా ఆఫీసరూ, అటెండరూ... ఒకరే ‘విషీ’ ప్రతి ఒక్కరూ సుబ్బారావు తననే ప్రేమిస్తున్నాడనుకుంటారు. తన కోసమే జీవిస్తున్నాడనుకుంటారు!

పాపం... అమాయక ప్రజ!... అనుకోనివ్వండి... జీవికి... అదో తృప్తి కదా.

ఇల్లా ఉండగా... తీం ధరికిట ధరికిట ధరికిటధా.... ఒకానొకరోజు ఆ ఆఫీసులోకి సుబ్బలక్ష్మి అనే నామధేయంబు ధరించిన ఓ సుందరి ప్రవేశించింది.

‘ఆ రోజు... ఏదో పనిమీద’ అనుకొంటున్నారా... కాదండీ బాబూ... పర్మనెంటుగా సెట్టప్పవడానికి ఉద్యోగంలో జాయినైంది.


సుందరిని చూసిన సుబ్బా... అదే సుబ్బలక్ష్మిని చూసిన సుబ్బారావు మహాముచ్చట పడిపోయాడు!

"మగవాడంటే ఇల్లా ఉండాలి" అని అనుకున్నాడు. ‘అనుకున్న వెంటనే నాలిక్కరుచుకున్నాడు’ అని మీరనుకుంటే... అది మీరు చేయవలసిన పని (అదేనండీ బాబూ... నాలిక్కరుచుకోవడం)! మరి... లేకపోతే ఏమిటీ? మనవాడు బ్రహ్మదేవుణ్ణి తల్చుకున్నాడు. ముందు జాలిపడ్డాడు. తర్వాత తిట్టడం మొదలెట్టాడు.

"ఏవయ్యా... మిస్టర్ బ్రహ్మా... భలేగా సృష్టి చేస్తున్నావని మహా బ్రహ్మానందంలో ఉబ్బి తబ్బిబ్బయిపోతున్నావుగానీ... ఇదే విషీ... అసలు నీకేమైనా బుర్ర... అందులో మెదడూ అనబడే పదార్థం ఉన్నాయా... అంష్? ఆ పిల్లని... అదే... ఆ సుబ్బలక్ష్మిని చక్కగా అందంగా ఆడపిల్లను చేసి, నిండా మగ లక్షణాలు పెడతావా... ఇటునన్నేమో... వారానికి మూడుసార్లు గీక్కోవలసిన గడ్డం, మీసాలూ పెట్టి అచ్చు ఆడలక్షణాలతో నింపుతావా? ఇది న్యాయమే నషయ్యా... నీకు?"

అని నిలేద్దా మనుకున్నాడు మిస్టర్ బ్రహ్మని... కాని పాపం... మనవాడి కోరిక తీరలేదు!

ఈ సృష్టికార్యంలో మునిగి తలమునకలై 2000 సంవత్సరానికి భారతదేశ జనాభాను 100 కోట్లకు దాటించేయ్యాలనే దృఢ సంకల్పంలో బ్రహ్మ మహా బిజీగా ఉండేసరికి మనవాడికి ఒక్క క్షణం కూడా ఆ బ్రహ్మ ఇంటర్వ్యూ దొరకలేదు. ఇక చేసేదేమీ లేక యధార్థాన్ని స్వీకరించేందుకే సిద్ధపడ్డాడు.




‘అమృత్ కిరణ్’ కార్టూన్స్ పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్.

"ఇంతకీ... మనవాడు ముచ్చటపడి బ్రహ్మను నిలెయ్యాల్సిన లక్షణాలు ఆ అమ్మాయిలో ఏవున్నాయీ...?" అని కదూ మీ దీర్ఘ ప్రశ్న! ఆగండీ... అంత తొందరైతే ఎలా?...

పాపం... ఐఏఎస్ రాసి కలెక్ట రవ్వాల్సిన పిల్ల 'పెళ్ళి... పిల్లలు' అనే లంపటంలో పడిపోయి, ఈ చిన్న ఉద్యోగంలో చిక్కుకు పోయింది గానీ.., ఆ అమ్మాయి గనకే కలెక్టరైతేనా... ఈ విశాలభారతంలో ఓ రాష్ట్రం... లేకుంటే కనీసం కొన్ని జిల్లాలైనా శుభ్రంగా బాగుపడిపోయేవి అనేదాంట్లో మాత్రం ఏమాత్రం సందేహం ఉండనక్కర్లేదు.

ప్చ్.. మన బతుకులికి అంతదృష్టం కూడానా? అందుకే సుబ్బలక్ష్మి సుబ్బారావు ఆఫీసులోనే సెటిలైపోవాల్సి వచ్చింది.

సుబ్బలక్ష్మి ప్రస్తుతం పనిచేస్తున్న సదరు ఆఫీసులో 'రూల్' ప్రకారం తనపని తాను చక్కా చేసేస్తుంది.

'అందరూ చేసేది 'రూల్ ప్రకారమే' నని మీరు కన్నెర్ర చేయక్కర్లేదు.

ఎందుకంటే... తనకిందవాళ్ళూ, తోటివాళ్ళూ, పైవాళ్ళూ సైతం "నేను సైతం అవినీతి పిశాచికి అందగానే నిల్చి ఉంటా" నంటూ రూల్సన్నింటినీ మూటకట్టి, ఊరి పొలిమేర్లవతల పారేసి, పాతిపెట్టేసినా తానేమీ జంకక, వాటినే తవ్వి తెచ్చి ప్రాణం పోసింది.

'రాజీ పడడం, తప్పుల్ని ఒప్పులుగా ఊహించుకుని, ప్రచారం చేసుకుని 'హం మహాన్' అంటూ గొప్పలకు పోవడం ఆ పిల్లకు సరిపడదు.

'టు ఎర్ర్ ఈజ్ హ్యూమన్' గనుక ఎప్పుడైనా పొరపాటు చేస్తే... వెంటనే ఆఫీసరు దగ్గరకెళ్ళి 'తప్పు చేసాను సార్... క్షమించండి... లేక శిక్షించండి' అని నిక్కచ్చిగా చెప్పేసేది!

ఈ పిల్ల ఈ ముక్కు సూటి స్వభావం జనాలకెప్పటికీ వచ్చేదు. ఎందుకంటే అందరూ కుట్రలు పన్ని ఒకళ్ళకొకళ్ళు గోతులు తీసేవాళ్ళే కదా!

పాపం... ఎవరూ ఏమీ చేయలేక తిట్టుకుంటూ, చాడీలు చెప్పుకుంటూ, లేనిపోనివి కల్పించుకుంటూ కాలక్షేపం చేసేసేవారు.

ఎవరికైనా అన్యాయం జరిగిందంటే అక్కడ సుబ్బలక్ష్మి ప్రత్యక్షమయ్యేది! ఆడపిల్లల్ని ఎవరైనా అల్లరి చేసారంటే చాలు... దానికి కారకులైన వాళ్ళి అక్కడికక్కడే దులిపిపారేసేది.

అయినప్పటికీ... ఆ ఏడిపించబడ్డ వాళ్ళ అంతరాంతరాల్లో సుబ్బలక్ష్మిపట్ల మచ్చుకైనా అభిమానం ఉండేదికాదు... అసూయే ఉండేది!

ఏమిటీ... ఈసంగతి మీకూ తెల్సు నంటారా? అయితే ఇప్పుడు సెంట్‌పర్సెంట్ కరక్టు మీరు.

'మనకు లేనిది ఎదుటివారిలో ఉంటే, ఆ ఖాళీని అసూయతో నింపాలి' అనే సిద్ధాం తాన్ని సృష్టించుకున్న జనాలు తు.చ. తప్పకుండా ఆ సిద్ధాంతాన్ని ఫాలో అయిపోతారు.

సుబ్బలక్ష్మిలోని ఈ ధీరత్వం, నిజాయితీ, పట్టుదల... అన్నీ.. మన సుబ్రావుని ఆకట్టుకున్నాయ్. ఆ అమ్మాయితో నెమ్మదిగా స్నేహం చెయ్యాలనుకున్నాడు.

తనేమైనా అడిగితే బాగుండు... ఇచ్చేద్దామనుకున్నాడు... 'అది ప్రాణమైనా సరే వెనుకాడకూడదు' అనుకున్నాడు.


కానీ... మన సుబ్బలక్ష్మికి సుబ్బారావు ప్రాణాలతో అక్కరపడలా. అందరినీ ప్రేమించే స్తున్నట్టుండే సుబ్బారావు, సుబ్బలక్ష్మి పట్లఉన్న ప్రత్యేకాభిమానాన్ని ఎలా చూపించాలో తెలియక తికమక పడసాగాడు.

కాలం గడుస్తూండగా ఓ రోజున... ఓ శుభముహూర్తాన... ఓ కొత్త స్కూటరు మీద ఆఫీసుకు వచ్చాడు మన సుబ్రావ్. తాను స్కూటరు కొనుక్కున్నందుకు అందరి నోళ్ళూ తీపి చేయించాడు. ఆ తీపి ప్రభావమో ఏమో... సుబ్బలక్ష్మి బుర్రలో ఓ ఆలోచన తళుక్కున మెరిసింది.

ఇంట్లో పనంతా చక్కబెట్టుకొని, టైమ్‌కురాని బస్సులకోసం పడిగాపులు పడి, పరుగులెత్తి, క్రిక్కిరిసిన ఆ బస్సుల్లో పడరానిపాట్లుపడి 'ఛీ... వెధవ బ్రతుకు' అని రోజుకు వెయ్యిన్నూట పదహారు సార్లు తిట్టుకునే సుబ్బలక్ష్మి ఏమైనా సరే స్కూటరు కొనుక్కోవల్సిందే' అని నిర్ణయించుకుని... ఆరోజే ఆఫీసులో లోనుకోసం అప్లై చేసింది.

బండి వచ్చేటప్పటికి డ్రైవింగ్ నేర్చుకోవాలీ' అనుకొంది. చిన్నప్పుడో సైకిలు తొక్కిన అనుభవముందిగా!


ఆమాటే సుబ్బారావుతో అంది. సుబ్బారావు మహదానంద పడిపోయాడు. 'అహరో... ఏమి నా భాగ్యంబు!' అనుకోని



నా దేశంలో ఎక్కడ చూసినా

కులం ఝండాలు రెపరెప లాడుతున్నాయ్!
కుల రక్కసి ప్రళయ నృత్యానికి...
మహా మహా మంత్రులే - ముఖ్యాతిధులై...
దేశమంతా విష బీజాలు నాటుతున్నారు!

\- ఆకాంక్ష



చంద్రుణ్ణి చూసిన కెరటంలా ఉప్పొంగిపోయాడు.

కాని ఆ వెంటనే తన ఇల్లాలు, ఆఫీసు జనం గుర్తుకు రాగానే పిల్లిని చూసిన ఎలకలాగా గడగడా, గజగజా వణికిపోయాడు.

కానీ... ఇదేమీ పైకి కన్పించ నీయకుండా...

"ఒకసారి... మా ఇంటికి రాకూడదూ మీరు... మా ఆవిణ్ణి పరిచయం చేస్తా... ఇహ్హి హ్హి... (అంటే అలా ఏడ్వలేని నవ్వొకటి నవ్వాడన్నమాట) ఎందుకంటే... ఆ స్కూటరుంది చూసారూ... అదీ... ఇహ్హిహ్హి (మళ్ళీ అదే నవ్వు) మా ఆవిడపేర తీసాను... తనతో ఒక్క మాటచెప్పే..." నసుగుతూ విషయం తేల్చేశాడు.

'ఓ... తప్పకుండా... మీ శ్రీమతిని కూడా చూచినట్టుంటుంది. సాయంత్రం వస్తాలెండి" ఉత్సాహంగా అంది సుబ్బలక్ష్మి.

"హతోస్మి! ఈవిడ ఇంటకొస్తే... మా ఆవిడ...? బాబోయ్.. ఎందుకైనా మంచిది... ముందు ఆవిణ్ణి కాకా పట్టుకుంటేగానీ... ఈ గండం నుంచి గట్టెక్కలేను' అనుకుంటూ రయ్‌మని ఇంటికి బయల్దేరాడు లంచవర్లో.

పనిలో పనిగా స్కూటరు మీదే కలల్లో తేలిపోసాగాడు.

సుబ్బలక్ష్మికి స్కూటరు డ్రైవింగ్ నేర్పుతున్నట్టూ ఆమె బేలెన్స్ నిలుపుకోలేక తనమీద పడిపోతున్నట్టూ, కాస్సేపటికి తానూబేలెన్స్ కోల్పోయి స్కూటరు అటువైపు పడిపోగా, ఇటువైపు తామిద్దరూ ఒకరిమీద ఒకరు పడిపోయినట్టూ ఉన్నట్టుండి ఉరుములూ మెరుపులతో పెద్దవర్షం కురిసినట్టూ (వచ్చిన ప్రతీ చెత్త సినిమా చూసిన బుద్ధి కదూ) ఏవేవో ఊహించేసుకుని, మహా సంబరపడిపోతూ, ఈల వేసుకుంటూ ఇంటికి వచ్చాడు.

తలుపు తీసిన ఇల్లాల్ని అమాంతం వాటేసుకున్నాడు. మోమంతా ముద్దులతో ముంచెత్తాడు. చెదరిన ముంగురులను పెదవులతోనే సవరించాడు.

తన బాహువుల్లో పొదువుకొని (ఏ వుందీ బెడ్రూం వరకూ నడిపించుంటాడు అనుకొంటున్నారా... కాదు... కాదు...) ఎత్తుకువెళ్ళాడు.

ఇవన్నీ అప్పుడప్పుడూ అలవాటేగనక... ఆ ఇల్లాలు... పాపం.. గాభరాపడలేదు. అతని శీలాన్నేమాత్రం శంకించలేదు. మనవాడు జాగ్రత్తగా రంగం సిద్ధంచేసి, సుబ్బలక్ష్మి కోరికను మెల్లగా చెప్పాడు.

"హత్తెరి... నువ్వసలు మనిషివేనా? బుద్ధుందా? పెళ్ళాం, పిల్లలున్న సంగతి గుర్తుందా? 'శుభమా' అని కొనుక్కున్న కొత్త స్కూటరు మీద పరాయి ఆడదాన్నెక్కించి, తిప్పుదామను కొంటున్నావా? నీ కసలు సిగ్గుందా అంట? పైగా వచ్చి నాతోనే చెప్తావా? ఆ పిల్లనే నా దగ్గరకు రమ్మంటావా? ఎంతధైర్యం? నీ వెధవ్వేషాలు నా దగ్గర సాగుతాయను కున్నావా?"

అని కల్లు తాగిన కోతిలా నిప్పులు తొక్కింది ఆ ఇల్లాలు అనుకొంటున్నారా? హ హ్హ హ్హ హ్హ హ్హ (ఇది నా నవ్వులెండి. ఎందుకంటే ఇలా అనుకున్నారు గనుక మీరు పప్పులో కాలేసి... ఛ ఛ... అరటి తొక్కమీద కాలేసారు గనుక నేను నవ్వుకొంటున్నాను.)

జరిగిందేమిటంటే ఆ ఇల్లాలు మహా సంబరపడిపోయింది.

"సుబ్బలక్ష్మితో పాటు నేనూ నేర్చు కొంటానండి డ్రైవింగూ... సాయంత్రం తప్పకుండా తీసుకురండి. ఇక్కడే మన పెరట్లోనే నేర్చుకుంటాం మేమిద్దరం" అని తొందరపెట్టి పతిదేవుణ్ని ఆఫీసుకు పంపింది.

'అన్నం పెట్టకుండానేనా' అని మీకా ఆకలి చూపెందుకు? ఓ ముద్దన్నర ఎక్కువే తిని, సుష్టుగా త్రేన్చి వెళ్ళాడు. సుబ్బ 'ఉరఫ్ సుబ్రావ్!'

## మోడలింగ్



శ్రీదేవి లాంటి అగ్రశ్రేణి హీరోయిన్ నుంచి సోమీ అలీలాంటి వర్ధమాన తారల వరకు చాలామంది 'యాడ్స్' లో నటిస్తున్నారు. ఇప్పుడిప్పుడు బిజీ అవుతున్న టాబు (ఫరా చెల్లెలు) కూడా 'టాటా టీ' యాడ్‌తో మోడలింగ్ మొదలెడుతోంది.

ఇంతకు ముందు 'టాటా టీ' కి అనూ అగర్వాల్ మోడల్. ఆ యాడ్ బాగా పాపులర్ అయింది. మరి 'టాబు'కి ఎంత కలిసివస్తుందో.?

\- మౌర్య.

సాయంత్రం, ముందు సుబ్రావు స్కూటరూ, వెనుక సుబ్బలక్ష్మి రిక్షా ఆఫీసునుంచి ప్రయాణమై సుబ్బారావు ఇంటి ముందు ఆగాయి. సతీ సమేతుడై సుబ్బలక్ష్మికి ఆహ్వానం పలికి, సాదరంగా లోనికి తీసుకు వెళ్ళాడు.

ఇంకావుంది



② 

# 'నేరకపోయి నేర్పిస్తినే' హాస్య కథ

ఝాన్సీ కె.వి. కుమారి

"మీ గురించి మావారు చెప్పారు. ఈ రోజు మీరు మా ఇంటిని పావనం చేయండం మా అదృష్టం..."

ఆండాళ్ళ మాటలకు సుబ్బలక్ష్మి నవ్వి "మీరు పెద్ద పెద్ద మాటలేవేవో అంటున్నారు. నా అవసరం కొద్దీ మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నానని..."



ఆమె మాటల్ని మధ్యలోనే కట్ చేసి "భలేవారే... మీ పుణ్యమా అని ఎంచక్కా నేనూ నేర్చుకుంటాను స్కూటరు. పెద్ద ట్రాఫిక్ మధ్యలోనుంచి ఆడాళ్ళు స్కూటరు డ్రైవ్ చేసుకుంటూ ఠీవిగా వెళ్తూంటే నాకు భలే ముచ్చటగా ఉంటుందండీ. గుర్రాలెక్కి కత్తిని ఝుళిపించి యుద్ధం చేసిన వారికి వారసులం మనం... ఈ మాత్రం స్కూటరు నడపలేమే మిటండీ'' అంది పొగలు కక్కే టీ కప్పుని సాసర్లో పెట్టి అందిస్తూ...

ఆండాళ్ళు నాటి వీరనారీమణులను గుర్తు చేస్తుంటే, సుబ్బలక్ష్మికి ఒళ్ళు పులకించింది.

చైతన్యానికి ప్రతీక స్త్రీ! ఈ మగవాళ్ళ పిరికితనం వల్లే ఆడవాళ్ళను బంధించి, బానిసలుగా చేసారుగానీ లేకపోతే ప్రపంచం పది శతాబ్దాల క్రితమే అభివృద్ధి చెంది ఉండేది అనుకుంది.

"ఏమిటి ఆలోచిస్తున్నారు. టీ చల్లారి పోతోంది కానివ్వండి... మనం పెరట్లోకి వెళ్దాం. ఏవండోయ్... శ్రీవారూ... ఇక ఆ పేపర్లక్కడ పడేసి బయల్దేరండి... పాఠాలు మొదలు పెట్టడానికి''

ఆండాళ్ళు తొందరకు మనస్సులోనే ముచ్చటపడింది సుబ్బలక్ష్మి. ముగ్గురూ పెరట్లోకి నడిచారు.

''అబ్బ... మీగార్డెన్ చాలా బాగుందండీ... ఎంత పెద్ద గులాబీలు... ఎన్ని రకాల చామంతులో... మంచి టేస్ట్" మెచ్చుకుంది సుబ్బలక్ష్మి.

"ఇదేనండీ... నాకు కాలక్షేపం... పదండి ఇంకోసారి ఈ మొక్కల మధ్య తిరుగుదురుగాని... ఇవ్వాళ మాత్రం డ్రైవింగ్ వచ్చేయ్యాల్సిందే..." ఆ వైపున ఉన్న షటిల్ కోర్టులోకి దారి తీస్తూ ఆండాళ్ళంటూంటే...

"ముందు పార్టుల పేర్లు తెల్సు కుందామండీ... బ్రేకులూ, క్లచ్‌లూ, గేర్లూ..." వంతపాడింది సుబ్బలక్ష్మి.

"ఆ... ఇక మొదలెట్టండి మీ పాఠాలు" హుకుం జారీ చేసింది ఆండాళ్ళు.

సుబ్బారావు గొంతు సవరించు కున్నాడు. కాలరు సరిచేసుకున్నాడు. ఇన్నాళ్ళకు తనకు లభించిన గురువు పదవికి ఉప్పొంగి పోయాడు. ఈ రోజు తనకు లభించిన ఆచార్యత్వం సామాన్యమైందా...?

బుడతలకీ చిడతలకీ అఆలు, ఏ బీసీలూ నేర్పడం కాదే... ఆరితేరిన నారీమణులకు స్కూటరు డ్రైవింగ్ నేర్పించడం!

సుబ్రావ్‌కి ఎగిరి గంతులేయాలని పిస్తోంది... చెట్టులెక్కాలని పిస్తోంది... ఈత కొట్టాలని పిస్తోంది... ఎదురుగా ఉన్న ఈ ఆడాళ్ళిద్దర్నీ అమాంతం...

హావెమ్మో తన ఆలోచన లన్నీ ఆండాళ్ళుకు తెలిసిపోతున్నాయేమో... మింగేసే టట్టు చూస్తోందనిపిస్తోంది.

ఆండాళ్ళు కన్నెర్ర చేసిందో... ఇక తన బతుకు... "ఛ... బతుకేమిటి... నా తలకాయ్... ఇంక బతుకుంటుందేమిటి... భస్మం... బూడిద... బూడిదైపోనూ... చీపురుతో ఊడ్చేసి... వీధిలో పోసేయదూ"

"అదేమిటండీ సుబ్బారావుగారూ... చీపురూ... బూడిదా..."

"ఇదివరకు నిద్రలో కలవరించేవారు... ఇప్పుడు మెళకువలోనే... ఏవండీ హల్లో... శ్రీవారూ"

"ఆ...ఆ... బండేసుకుని వెళ్ళిపోతారా"

"ఏడ్చినట్టుంది... ఇంకా పాఠాలు మొదలెట్టనే లేదూ... ఇంకానయం. నన్నెక్కించు కెళ్తారా? అనలేదు"

"ఓ... సారీ... రండి... ఇవి హేండిల్సూ... ఇక్కడ బ్రేకులుంటాయి. ఇదిగో ఇలా పట్టుకుని కంట్రోల్ చేస్కోవాలి. మీరిద్దరూ సైకిలు తొక్కనవాళ్ళేగనుక బేలెన్స్ చేయడం ఈజీనే..'' మొదటి అధ్యాయం పూర్తిచేసినట్టు ఊపిరి పీల్చుకున్నాడు.

"ఆండాళ్ళుగారూ... ఇక ఈ పూటకు ఆపేద్దామండీ... చీకటి పడుతోందికదా. నేను బయల్దేరతా" సుబ్బలక్ష్మి.

"భలేవారే... ఎక్కడికెళతారు? ఈపూట మీరు మా అతిధి దేవులు... మా విందారగించిగానీ వెళ్ళరు. నా చేతివంట రుచి చూడరూ?" అంది ఆండాళ్ళు.

"అరె... ఇప్పుడా? వద్దండీ... మరోసారి నేనిలా కొన్నాళ్ళు మిమ్మల్ని విసిగిస్తూనే ఉంటానుగా!"

"నథింగ్ డూయింగ్... ఈరోజు మీరు మా ఇంట్లో భోజనం చేసిగానీ వెళ్ళరు. ఈ సాయంత్రం మీరు వస్తున్నారని, మధ్యాహ్నం మావారు చెప్పగానే... అప్పుడే డిసైడ్ చేసేసాను. ప్రిపరేషన్స్ కూడా అయిపోయాయి. ఒక్క అన్నం మాత్రం వండాలి. మీరు మొహం కాళ్ళూ కడు క్కొచ్చేటప్పటికీ అయిపోతుంది. ఇంకొక్క అరగంట నేర్చుకుని వెళ్దాం"

"సుబ్బలక్ష్మిగారూ... మా ఆవిడ ఆజ్ఞ జారీ చేసిందంటే అది నూటికి నూటయాభై శాతం అమలు జరిగి తీరాల్సిందే! ఆ...డాలూ...'

'(అప్పుడప్పుడూ ఇలా షార్ట్‌కట్‌లో పిలు స్తుంటాళ్ళెండి మన సుబ్బారావు)

## ఫ్లాప్ అంటే హిట్



మమతా కులకర్ణి తను నటిస్తున్న సినిమాలు విడుదలయ్యే ముందు తన కారు డ్రయివర్‌తో సరదాగా పందాలు కాస్తుందిట.

అయితే ఆమె యీ పందాల్లో ఖచ్చితంగా ఓడిపోతుందిట. ఆమె గనక ఫ్లాప్ అవుతుందంటే ఆ సినిమా హిట్ అవడం, హిట్ అంటే ఫ్లాప్ కావడం జరుగుతుంది.

తిరంగా, క్రాంతివీర్ రెండూ ఫ్లాప్ అవుతాయని పందెంకట్టి సినిమాలు హిట్ కావడంతో భారీ మొత్తంలో డ్రయివర్‌కి సొమ్ము ఇచ్చుకోవాల్సి వచ్చిందిట. అలాగే మాధురి నటించిన 'అంజామ్' హిట్ అవుతుందని మమతా అందిట, కానీ ఆ సినిమా ఫ్లాప్!

-మౌర్య.

అదేవిషీ... 'డాలు' 'కత్తి' అని... ఎంచక్కా 'డాలీ' అనో 'డార్లింగ్' అనో అనొచ్చుగా అనేగా మీ సలహా!

వాళ్ళావిడండీ... ఆయనిష్టం... ఎల్లా కావాలంటే అల్లా పిల్చుకుంటాడు... మధ్యలో మనకెందుకు ఉచిత సలహాలిచ్చే ఉద్యోగం?

ఆ... ఎక్కడున్నాం... "ఆ..డాలూ... ఈ రెండు హేండిల్సూ ఇలా పట్టుకోవాలి. ఇది బ్రేకు" అనిచెప్పుతున్నాం కదా. "ఇక్కడ ఏక్సిలేటర్ ఉంటుంది. ఇదిగో ఇక్కడ కిక్ ఇలా ఇవ్వాలి."

"అరె... స్టార్టయిందీ... సుబ్బలక్ష్మీ గారూ... మనకొచ్చేసిందీ... ఇక మీరు వెళ్ళి పోయేమూడ్‌లో నుండి బయట పడండి. మొదటిరోజునే డ్రైవింగ్ వచ్చేసిందని రికార్డు బద్దలు కొట్టేద్దాం. ఆ... సుబ్బూ (ప్రేమెక్కువై నప్పుడు అండాళ్ళు వాళ్ళాయన్ని అలా పిలుస్తుంది?) అసలింత వరకూ ఎవరైనా బద్దలు కొట్టేరంటావా?"

'విరగ్గొట్టి ముక్కలు చేసుంటారు.' స్వగతంలో అనుకుని, పైకి నవ్వుతూ "అబ్బే... అసలింతవరకూ రికార్డే సృష్టించందే... ఇప్పుడు మీరు చేసేదే ప్రపంచ రికార్డై కూర్చుంటుంది. ఇంక దాన్నిబద్దలు చేయడానికి ఎవడికెన్ని గుండెలుండాలి?"

"యూ... స్మార్ట్" బుగ్గమీద ఒక్కపోటు పొడిచి "నువ్వలా అంటుంటే నాకావేశ మొచ్చేస్తోంది... ఏవండీ... సుబ్బలక్ష్మిగారూ... ఊ... స్టార్ట్ చేయండి. ఆ... ఆ... అద్దీ..."

"వెరీగుడ్... ఇప్పుడు సీటు మీద కూర్చోండి... ఆ... ఇదిగో ఇది కొద్దిగా లూజ్ చేయండి..." సుబ్బారావు.

"పడిపోతాడేమోనండీ... ఆపే సెయ్యండి నేను దిగేస్తా" - సుబ్బలక్ష్మి.

"ఏం పడరు... భయపడకండి"- సుబ్బారావు.

"వద్దండీ... నేను దిగేస్తా. అండాళ్ళు గారూ, మీరెక్కండి"

దిగేసింది సుబ్బలక్ష్మి.

"ఆ... నువ్వు కూర్చో డాలూ.. ఈ వెనకసీటుమీద కూర్చుని పట్టుకుంటా. ఆ... అద్దీ... ఊ... కొద్దిగా రెయిజ్ చెయ్యి."

"ఆ... వచ్చేసిందీ... టా.. .టా... సుబ్బలక్ష్మి గారూ"

సుబ్బలక్ష్మికి ఇంకా కొత్తగానే ఉంది... ఒక విధంగా ఉత్సాహంగా, మరో విధంగా బిడియంగా. తనే సోషల్‌గా ఉంటుందనుకుంటే తనకంటే వెయ్యామడాలు ఎడ్వాన్సుడు ఈ అండాళ్ళు, సుబ్బలక్ష్మి ఆలోచనల్లో ఉండగానె అండాళ్ళు శ్రీవారి తోడుగా ఒకరౌండ్ కొట్టేసి వచ్చింది.

"వచ్చింది... సుబ్బలక్ష్మిగారూ... మనకి స్కూటరు నడపడం వచ్చేసింది. రేపు మీకూ వచ్చేస్తుంది... ఔనా శ్రీవారూ... కాదు కాదు... గురువు గారూ?"

"ఊ... ఊ... గురు దక్షిణ చెల్లించాలి"

"ఓ... తప్పకుండా... కానీ ఏకలవ్యుడిలా కాదు సుమా! ఇప్పటికే ఆ గురుదక్షిణ అనే పదం మలినమైపోయింది." హుంకరించింది అండాళ్ళు.

'హమ్మో... ఆవలించకుండానే పేగుల్లెక్కెట్టే నైపుణ్యాన్ని భగవంతుడు ఈ లేడీస్‌కే ఇచ్చాడు.

అసలు ఒక్కటేమిటి... అన్నీ తరుణుల పరంచేసి , అజ్ఞానాన్నీ, ఆవేశాన్నీ మాత్రం మాకు ఆస్తిగా ఇచ్చాడు. అదే పరమానందంగా... ఇగ్నోరెన్సే బ్లిస్ కదా... అనుభవిస్తూ వీలున్నప్పుడల్లా ప్రదర్శించుకొంటున్నాం ఛ...ఛ."

"హల్లో.. శ్రీహరూ, భోజనానికి రావచ్చు" శ్రీమతికేకతో ఉలిక్కిపడి, తలపులకు తాత్కాలికంగా గుడ్‌బై చెప్పి, స్కూటరు పక్కకు పెట్టి, లోపలికి పరిగెత్తాడు సుబ్బారావు.

హాట్‌పేక్‌లో పెట్టిన పదార్థా లన్నింటినీ వేడి వేడిగా వడ్డించింది అండాళ్ళు. మామిడికాయపప్పు, బెండకాయ వేపుడు, ఆలూకూర్మా, గోంగూర పచ్చడీ, రసం, ఆమ్లెట్టు, అప్పడాలు, గడ్డపెరుగు!

అన్నీ ఒకదానితో ఒకటి పోటీపడేవే, అండాళ్ళు చేతిలో మరింత రుచిని సంతరించు కున్నాయ్.

గురు గ్రహాన్ని తాకిన షూమేకర్ లేవీ తోకచుక్కలా ముగ్గురూ భోజన పదార్థాల్ని తాకడం మొదలుపెట్టారు.

"అన్నదాతా సుఖీభవ! అద్భుతం... మార్వలెస్. నలుడూ,, భీముడు నెత్తిమీద చెంగేసుకుని హేండ్సప్ హెడ్స్‌డౌన్ చేయాల్సిందే! మీ విందు ఇంత పసందుగా ఉంటుందని సుబ్బారావుగారు మాటమాత్రం అనుంటే రోజూ మీకు అతిథినైపోదునే"

మిస్సైపోయిన రోజుల్ని గురించి బాధపడి పోతూ హోస్ట్‌ను ఆకాశానికి హోయిస్ట్ చేసేసింది సుబ్బలక్ష్మి.

"మా అండాళ్ళు వంట అదరహో నండీ..."

"కానీ... మావారు వర్తి బెదరహో కదండీ!

"ఏదో మీ అంతట మీరు పలకరించారు కాబట్టి ఇంతదాకా వచ్చిందికానీ... తానుగా మాత్రం... ఎబ్బే... కానీ... ఒక సంగతండీ.. మీరంటే మా వారికి బోలెడంత అప్రిషియేషను... అంతే

## ఫరా కాపురం!



హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన హిందీ తార ఫరా ... దారాసింగ్ కొడుకు విందూ (వీరేంద్ర)ని పెళ్ళి చేసుకున్న సంగతి అందరికీ తెలుసు.

తాజాగా వచ్చిన వార్తేంటంటే విందుని విడిచి ఫరా వేరేగా ఉంటోందిట.

అయితే ఈ విషయంలో ఫరా చెప్పే దేమిటంటే .. 'విందుకి జీవితం అంటే బొత్తిగా సీరియస్‌నెస్ లేదు. బాధ్యతలు తేలీవు. అందుకే అతనికి కాస్త తెలిసిరావాలనే మా మావగారూ ... నేనూ ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నాం' అని అంటోంది ఫరా.

మౌర్య

భయమూనూ! ఎప్పుడూ మీ గురించే చెప్తుంటారు... 'మీరు గలగలా గోదారిలా మాట్లాడతారని, పకపకా గంగలా నవ్వుతారని...'

అండాళ్ళు చెప్తుండగానే, పకపకా నవ్వేసింది సుబ్బలక్ష్మి.

"అంతేనా గయ్యాళి గంగననీ, వరద గోదారిననీ అనలేదా?"

"ఊ...ఊ... నాటి నారీమణులు కత్తిదూస్తే, నేడు మీరు కలం గీస్తారని కూడా"

"అయితే ఇంకేం... అన్నీ చెప్పేసినట్టే'

"నాకూ మిమ్మల్ని చూడాలని బోలెడంత ఉబలాటముండేది... ఈయనతోవేస్తే, నేనే వచ్చి పరిచయం చేస్కోవాలనుకున్నాను... రోగి కోరిందే వైద్యుడు ఇచ్చాడన్నట్టు... ఈరోజిలా మీ దర్శనభాగ్యమైంది."

"అబ్బో... నా వెనక ఇంత గూఢచారి నిఘా ఉందని నాకు తెలీయదండీ" నవ్వులు గుబాళించాయి.

ఆశించని, అనుకోని ఆత్మీయతకు ఉప్పొంగిపోయింది సుబ్బలక్ష్మి. తన ఉదారమే కాదు హృదయం కూడా ఆనందంతో నిండిపోయింది. మాటల్లో ఉండగానే కాలనియంత తన కొరడాను ఝళిపించాడు... తొమ్మిదిసార్లు!

"అమ్మో... తొమ్మిదైపోయింది. సమయమే తెలియలేదు... ఇక వెళ్తానండీ" లేచింది సుబ్బలక్ష్మి.

"భలేవారే... ఇంత రాత్రి ఒక్కరే వెళ్తారా? ఈయన దింపుతార్లెండి... ఏవండీ..."

"ఇంకానయం.. ఇప్పటికే మీకూ, సుబ్బారావుగారికీ బోలెడంత కష్టం కలిగించాను. చేసినదానికే బోలెడన్ని థేంక్స్ చెప్పుకోవాలి."

"మీకూ, మాకూ మధ్య ఆ థేంక్స్‌వంటి అడ్డుగోడలు పెట్టకండి. మీకిక్కడ రిక్షాలు దొరకవ్. ఏమండోయ్... ఆ బండి తీయండి... సుబ్బలక్ష్మిగార్ని ఇంటిదగ్గర దింపిరండి. వాళ్ళిల్లూ చూసినట్టవుతుంది... రేపెప్పుడైనా మనం వెళ్ళొచ్చు. "ఇక ఆ ఆజ్ఞకు తిరుగులేదు.

సుబ్బారావు ఎదలో దడమొదలైంది.

అయ్యో... పరస్త్రీని నా స్కూటరు మీద.. నా వెనుక కూర్చోబెట్టుకోవడమే... ఇక బండి నడపగలనా... అయ్యో... గుండెలో వణుకుతో ఏక్సిడెంటైతే?

ఈ ఆడాళ్ళిద్దరూ నన్నిలా కీలుబొమ్మని చేసి ఆడిస్తున్నారే! అసలు... నా ఇష్టాయిష్టాలతో వీళ్ళకు పనిలేదా?

ఆ అమ్మాయి పనితనం, వ్యక్తిత్వం, మాటతీరు చూచి ముచ్చట పడ్డాను... అభిమానించాను... ఇప్పుడనవసరంగా దగ్గరైతే... అమ్మో... అదుపులో ఉండగలనా?

మగవాడు వట్టి బలహీనఘటమని ఈ బండరాళ్ళకు (అంటే 'ఆడాళ్ళు' అని మనవాడర్థం లెండి) తెలియదు.


వాళ్ళకే ఫీలింగ్సూ, ఏడ్పు చావవుగా. కట్టుకున్నవాడే దైవం... మిగతా వాళ్ళంతా దయ్యాలు అనుకుంటారు. కాని... మా మగజాతికేమో అందని పళ్ళే తీయన... అందినవన్నీ పుల్లన.

"ఎంతసేపూ ఆ బండి తీసేది?" అండాళ్ళు గద్దింపుతో స్వగతానికి స్వస్తిపలికి తడబడే తనువూ, మనసుల్తో బండి స్టార్ట్ చేసాడు సుబ్రావ్.

ఆడవాళ్ళ టాటాలూ, గుడ్‌నైట్లూ గాల్లో కల్సిపోయాయి. తనూ గాల్లోనే తేలిపోతున్నాడు.

'సుబ్బలక్ష్మి చెయ్యి భుజంమీదో

## పిల్ల జంట




గతంలో రాజేష్ ఖన్నా... షర్మిలా టాగూర్ జంటగా అనేక చిత్రాల్లో నటించారు. ఇప్పుడు వాళ్ళ పిల్లలు జంటగా నటిస్తున్నారు.

షర్మిలా కొడుకు సైఫ్ అలీ ఖాన్ రాజేష్ ఖన్నా కూతురు ట్వింకిల్ జంటగా పహలజ్ నిహలానీ ఓ సినిమా తీస్తున్నాడు.

ట్వింకిల్... సైఫ్ కలిసి నటించరు అని అనుకున్న వాళ్ళంతా ఈ వార్త విని ఆశ్చర్యపడడంలో వింత లేదు.

మౌర్య



నడుంమీదో పడుతుంది... అమాంతం... ఆశించినవేవీ జరగలేదు.

"ఆ...ఆ... ఇటండీ... ఈ రైట్‌కు...

"ఆ... అదిగోండి... ఆ లైట్‌పోల్ దగ్గర, లెఫ్ట్‌కి..."

"ఆ... అ పెద్దగేటేనండి."

"ఆ... స్లో చేయండి... ఆపండి..."

"అదిగోండి... ఆ పక్క పోర్షనే మాది... చాలా... చాలా... థేంక్సండీ.. అండాళ్ళుగారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పండి... ప్లీజ్... గుడ్‌నైటండీ..."

లోపలికెళ్ళి నవ్వుతూ గేటువేసి టాటా చెప్తోంది... ఛీ...ఛీ... మర్యాదకన్నా లోపలికి రండని పిలిచిందా... అసలీ ఆడాళ్ళకి మర్యాదలు కూడా తెల్సా... హయ్యో' కోసం, నిరాశ ముప్పిరిగొనగా బండికి ఒక్క కిక్కిచ్చి, టాప్‌గేర్లో దూసుకు పోయాడు సుబ్బారావు.

"అరే... అప్పుడే వచ్చేశారు?" నవ్వుతూ తలుపు తీసింది అండాళ్ళు.

'అబ్బే... అక్కడే ఉండిపోదా వను కున్నా' మనస్సులోనే అరుచుకొని లోపలికెళ్ళాడు.

కాని...

అప్పట్నుండే నిద్రాదేవి ఒడిలో సర్వంమరచేవరకూ, అండాళ్ళు సుబ్బలక్ష్మి దండకమే పఠిస్తూ, తనచేతకూడా వల్లింపచేస్తూ ఏ సుబ్బలక్ష్మిని తన మనస్సులోనుండి చెరిపెయ్యాలను కున్నాడో, ఆ సుబ్బలక్ష్మినే తన మనస్సు, హృదయం నిండా నింపి, కుక్కి, తాను మాత్రం హాయిగా పవ్వళించింది అండాళ్ళు!

ఇక... తనను నిద్రాదేవి కరుణించేనా?

★ ★ ★

"ఏవండోయ్... లెండి.. లెండి.. నాకు బాగా నిద్ర పట్టేసింది. మెళకువే రాలేదు... ఎనిమిదైపోయింది. అన్నట్టు... మళ్ళీ ఎప్పుడు కల్సుకోవాలో రాత్రి సుబ్బలక్ష్మిగారితో చెప్పనే లేదు. అసలే మొహమాటస్తురాలు. పాపం... నే వెళ్ళి సాయంత్రం రమ్మని చెప్పొస్తాను... ఇదిగో... కాఫీ కూడా కలపలేదు... ఇంతవరకూ డ్రైవింగ్ ప్రాక్టీస్ చేసొస్తానండి... మీరు కాఫీ కలుపుకు తాగి. కుక్కర్ కూడా పెట్టేయండి... ఒక గిన్నెలో.. బియ్యం, ఒక గిన్నెలో పప్పు, మరో దాంట్లో పులుసు... ఇదిగో... స్కూటరు నేనేసికెళ్తున్నా... ఒకవేళ మీకు లేటైతే నడిచెళ్ళి పొండాఫీసుకి... వస్తా" సుబ్బారావుకి నిద్రమత్తూ, కలలమత్తూ, పూర్తిగా విడిపోయింది...

కళ్ళముందు ఏవేవో దృశ్యాలు...

అండాళ్ళూ, సుబ్బలక్ష్మి తన స్కూటరు మీద జల్సాగా హుషారుగా సినిమాలకు షికార్లకు వెళ్ళిపోతున్నారు. కూరగాయలకీ పచారీ కొట్టుకూ స్కూటరుమీదే'... పిక్కనిక్కులకీ మీటింగులకీ షాపింగులకీ, శ్రాద్ధాలకీ, స్కూటరుమీదే?

తాను మాత్రం జిడ్డోడుతూ, వంటింట్లో వంటచేసి పెట్టూ, ఆఫీసుకు లేటుగా, కాళ్ళీడ్చు కుంటూ, ఉసూరుమంటూ వెళ్ళి, అందరి ముందూ బాసుతో తిట్లు తింటుంటే, సుబ్బలక్ష్మి నవ్వుతూ, విలాసంగా, "సారీరావుగారూ, అండాళ్ళు 'పతిపూజావ్రతం' చేయడానికి ప్రూట్సు కావాలంటే..."

'పూజ... హ్హ హ్హ హ్హ... పతిపూజ... ఓ హొ హొ హో...'

★ ★ ★

'ఛీ... ఛీ... వెధవ బండి... ఎందుకొన్నాను? కొన్నానుపో... ఎందుకెక్కాను? ఎక్కానుపో... ఎందుకందరికీ పార్టీ ఇచ్చాను? ఇచ్చానుపో... ఎందుకు సుబ్బలక్ష్మిని ఆహ్వానించాను? నించానుపో... ఎందుకీ అండాళ్ళుకు నేర్పించాను? నేరకపోయి... నే...ర...క...పో...యి నేర్పిస్తినే!?!'

సుబ్బారావు చేతులు, నెత్తిమీద ఉన్న... అందమైన జుట్టును తెగ పీకేస్తున్నాయ్!

★ ★ ★

## మాధురీ క్రేజ్



సినిమాలంటే జనంలో వున్న క్రేజ్ సంగతి తెలియంది కాదు. సినిమా తారల గురించి వేరే చెప్పేదేమీ లేదు. ఏదైనా సినిమా హిట్ అయితే ఆ సినిమా పేరు మీద రకరకాల వస్తువులు రావడం కూడా మామూలే!

ఇలా తారలకుండే పాపులారిటీని దృష్టిలో పెట్టుకునే కాబోలు మాధురీ దీక్షిత్ పేరిట ఒక ఫెర్‌ఫ్యూమ్ మార్కెట్‌లోకి రాబోతోంది.

అసలే 'హమ్ ఆప్‌కే హై కౌన్' సూపర్ హిట్ కావడంతో సంతోషంతో ఉక్కిరి బిక్కిరవుతోన్న మాధురి ఈ సంగతి తెలిశాక మరింత సంబరపడదా!

-మౌర్య.

